జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
సోమవారం 24,మార్చి, 2025 www.prajajyothinews.com పేజీలు : 10

# మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దు

**-ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ -వలస గొత్తికోయ గిరిజలుకు సోలార్ లైట్లు, నిత్యవసర వస్తువులు, దుస్తులు పంపిణీ**

**మంగపేట మార్చి 23 ప్రజాజ్యోతి:** మండలంలోని వలస గుత్తి కోయ గ్రామాలైన ముసలమ్మ గుట్ట, ప్రాజెక్ట్ నగర్, శాంతినగర్, కేశవాపూరం, పాలాయగూడెం, రాళ్లగుంపు, ఎస్టీ కాలనీ తదితర వలస గుత్తి కోయ గ్రామాలకు చెందిన 162 గొత్తికోయ కుటుంబాలకు రాబిన్ ఫుడ్ ,సిజెఐ వారి సహకారంతో ఏటూరునాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అధ్వర్యంలో సోలార్ లైట్లు, నిత్యవసర వస్తువులు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం శివం ఉపాధ్యాయ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు ఎవరూ కూడా మావోయిస్టులకు సహకరించకూడదని ఏటువంటి సాయం



కావాలన్నా పోలీస్ వాళ్ళని ఆశ్రయించాలని ఎవరైనా కొత్త వాళ్ళు వస్తే పోలీస్ వారికి తెలియజేయాలని..

2లో..


# పనిచేయని సిసి కెమెరాలు..
# పట్టించుకోని అధికారులు




**-నేరాల అదుపు నిందితుల వేటలో నిఘా నేత్రాలదే కీలక పాత్ర**

**-గ్రామాలలో నేరాల నియంత్రణ ప్రజలకు భద్రత కల్పించేందుకె సీసీ కెమెరాలు..**

**-ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానం**



**సంగెం,మార్చి23(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో నిఘా కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేవు. దొంగతనాలు, రహదారి ప్రమాదా లు,అక్రమ రవాణా తదితర నేర సంఘట నలను సంబంధించి నిందితులను త్వరగా గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి.కొన్ని సంవత్సరాల క్రితం మండలంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ప్రస్తుతం వాటి నిర్వహణ సరిగా లేకపోవడంతో పనిచేయడం లేదు.కాకతీయ టెక్స్టైల్ పార్క్ పనులు జరుగుతున్న నేపథ్యంలో భారీ వాహనాలు,మొరం టిప్పర్లు అతి వేగంగా వెళుతున్న క్రమంలో ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రత్యక్ష సాక్షి లేకపోతే,సీసీ కెమెరాలు పనిచేయని యెడల మాకు దిక్కు ఎవరు అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దొంగతనాలు జరిగినా నిందితులను పట్టుకోవడం సమస్యగా మారుతుంది. మండలంలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో మత్తు పానీయాలు, దొంగతనాలకు పాల్పడుతున్నారని పలువురు గ్రామస్థులు,గ్రామ పెద్దలు కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాత కెమెరాలను పనిచేసేల చేసి,మరికొన్ని కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రామం మొత్తం సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉండాలని గ్రామస్థులు భావిస్తున్నారు.

2లో..

# వేబ్రిడ్జి తూకంలో తేడాలు..
# రోడ్డెక్కిన రైతులు..



**- కానరాని కాంటాలను చెక్ చేసే అధికారులు..**

**- 100 డయల్ చేసి రెండు గంటలైన స్పందన లేదంటూ రైతుల ఆందోళన**

**- ఎమ్మెల్యే హామీతో ధర్నా విరమించిన రైతులు**

**దామెర, మార్చి 23 (ప్రజాజ్యోతి):** వేబ్రిడ్జి తూకంలో తేడాలను గుర్తించిన రైతులు రోడ్డెక్కారు.. మొక్కజొన్న సీడ్ కంపెనీ అధికారులు వేబ్రిడ్జి వారితో కుమ్మక్కై వే బ్రిడ్జి తూకంలో తేడాలు వచ్చే విధంగా చేయటంతో గుర్తించిన రైతులు ధర్నాకు దిగారు. దామెర మండలం దుర్గంపేట గ్రామం వద్ద మణికంఠ వేబ్రిడ్జి, దుర్గంపేట జై హనుమాన్ వే బ్రిడ్జి పై రైతులు పండించిన మొక్కజొన్న సీడ్ పంటను చుట్టు పక్కల గ్రామాల రైతులు ఈ రెండు వేబ్రిడ్జిలపై తీసుకెళ్లిన టాక్టర్ లో ఉన్నటువంటి పంటను తూకం వెయ్యగా మణికంఠ వేబ్రిడ్జి పై వేసిన పంట తూకం 6495 కింటన్లు రాగా, అదే దుర్గంపేటలో ఉన్నటువంటి మరో వేబ్రిడ్జి జై హనుమాన్ కాంటాపై తూకం వేయగా 6330 తూకం వచ్చినది. ఈ రెండు వేబ్రిడ్జి కాంటాలను జోడించి రైతులు పరిశీలించగా కింటా 65 కిలోల తేడా చూపెడుతున్నది.

2లో..

## మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దు



మిర్చి కూలీల ముసుగులో మావోయిస్టులు గ్రామాలకు వచ్చే అవకాశం ఉండటంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారికి సమాచారం తెలియజేయాలని హెచ్చరించారు. ఎవరైనా మావోయిస్టులకు ఆశ్రయం కల్పిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్, మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ సూరి, సురేష్ రాబిన్ హుడ్, సిజెఐ సిబ్బంది, ట్రైన్ ఎస్సై లు మహేష్, శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని రెండు కిలోమీటర్లు మోసుకెళ్లిన గ్రామస్తులు



**నెక్కొండ, మార్చి 23 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అజ్మీర మంగ్య తండా గ్రామానికి భూక్య మంగ్య తండ్రి భూక్యా భిల్య (35) కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగాడు. గ్రామస్తులు మెరుగైన వైద్య కోసం 108 వాహనంలో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మంగ్య తండా కి రోడ్డు మార్గం సరిగా లేక దాదాపు రెండు కిలోమీటర్ల దూరం పురుగుల మందు తాగిన వ్యక్తిని గ్రామస్తులు మోసుకెళ్లి 108 వాహనం ఎక్కించారు. ప్రాణాపాయ స్థితిలో ప్రాణాలను కాపాడుకోవడానికి కనీసం 108 వాహనం రావడానికి కూడా సరియైన రోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డ గ్రామస్తులు. ఎప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే నాణ్యమైన రోడ్లు వేయాలని వేడుకున్నారు.

## బుజ్జయ్య చౌదరి ఇటుక బట్టీలలో విషాదం.. నీటి తొట్టెలో పడి చిన్నారి మృతి..



**సంగెం,మార్చి23(ప్రజాజ్యోతి):** మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో ఉన్న బుజ్జయ్య చౌదరి ఇటుక బట్టీలలో విషాదం నెలకొంది.వివరాలలోకి వెళితే..బ్రతుకుతెరువు కోసం వచ్చిన మహాకూర్ రాజు యాదవ్ తండ్రి బింబదార్ వయసు 23 సంవత్సరాలు.వృత్తి ఇటుకల తయారిలో రోజు వారి కూలి..ఇతనిది ఒడిశా రాష్ట్రంలోని జుబాడి జిల్లా,బులియాబన్ గ్రామనికి చెందినవాడు కాగా,బ్రతుకుతెరువు కోసం వరంగల్ జిల్లా సంగెం మండలంలోని ఆశాలపల్లి గ్రామంలో ఉన్న బుజ్జయ్య చౌదరి ఇటుక బట్టీలో గత మూడు నేలలుగా వారి కుటుంబంతో సహా పని చేస్తున్నాడు.ఆదివారం రోజున ఇటుక బట్టిలు చేస్తున్న క్రమంలో రాజు కూతురు మహాకూర్ బాబితా వయస్సు 1సంవత్సరము ఇటుక బట్టీల పక్కనే ఉన్న నీళ్ల తొట్టెలో ప్రమాదవశాత్తు పడగా వెంటనే నీటి తొట్ట నుంచి పాపను బయటకు తీసి ఎంజియం హాస్పటల్ వరంగల్ కి తీసుకపోగా,చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందిందని వైద్యులు తెలిపారు.దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజియం మార్చురికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు స్థానిక ఎస్ఐ ఎల్.నరేష్ పేర్కొన్నారు.

# పనిచేయని సిసి కెమెరాలు...పట్టించుకొని అధికారులు

**సంగెం,మార్చి23(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో నిఘా కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేవు. దొంగతనాలు, రహదారి ప్రమాదాలు,అక్రమ రవాణా తదితర నేర సంఘటనలను సంబంధించి నిందితులను త్వరగా గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి.కొన్ని సంవత్సరాల క్రితం మండలంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.ప్రస్తుతం వాటి నిర్వహణ సరిగా లేకపోవడంతో పనిచేయడం లేదు.కాకతీయ టెక్స్టైల్ పార్క్ పనులు జరుగుతున్న నేపథ్యంలో భారీ వాహనాలు,మొరం టిప్పర్లు అతి వేగంగా వెళుతున్న క్రమంలో ప్రజలకు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రత్యక్ష సాక్షి లేకపోతే,సీసీ కెమెరాలు పనిచేయని యెడల మాకు దిక్కు ఎవరు అని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో దొంగతనాలు జరిగినా నిందితులను పట్టుకోవడం సమస్యగా మారుతుంది.మండలంలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో మత్తుపానీయాలు దొంగతనాలకు పాల్పడుతున్నారని పలువురు గ్రామస్థులు,గ్రామ పెద్దలు కోరారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పాత కెమెరాలను పనిచేసేల చేసి,మరికొన్ని కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రామం మొత్తం సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉండాలని గ్రామస్థులు భావిస్తున్నారు.

**అలంకార ప్రాయంగా నిఘా నేత్రాలు..**

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు అలంకార ప్రాయంగా మారాయి.నిర్వహణ లోపం వల్ల అవి పనిచేయకుండా ఉన్నాయి.దీన్ని ఆసరాగా చేసుకొని దుండగులు యథేచ్ఛగా దొంగతనాలకు పాల్పడుతున్నారు.ఇకనైనా అధికారులు స్పందించి సీసీ కెమెరాలను బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

### సీసీ కెమెరాలు లేక రక్షణ కరువు:పులి రాజశేఖర్ గౌడ్(దుకాణదారుడు)

సీసీ కెమెరాలు పనిచేయక రక్షణ లేకుండా పోయింది.అంబేద్కర్ సెంటర్లో పలు రకాల షాపులు ఉన్నాయి.రాత్రి షాపులు మూసివేసి వ్యాపారస్తులు ఎవరి ఇంటికి వారు వెళ్ళిపోతారు.తిరిగి ఉదయం షాపులకు వస్తారు.ఎటు నుండి ప్రమాదం పొంచి ఉంటుందో తెలియదు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే వ్యాపారులకు రక్షణగా ఉంటుంది



### దొంగతనాలను మత్తు పానీయాలను అరికట్టవచ్చు:మెట్టుపల్లి ఏలీయా(గ్రామస్తుడు)

సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే దొంగతనాలు గాని,మత్తు పానీయాలతో పాటు అక్రమ రవాణా సైతం అరికట్టవచ్చు.ఇప్పటికైన అధికారులు స్పందించి సిసి కెమెరాలు బాగుచేయాలని కోరుతున్నారు.



# వేబ్రిడ్జి తూకంలో తేడాలు.. రోడ్డెక్కిన రైతులు..



ఇంత తేడా ఏమిటని మేము పైన తెలిపిన వేబ్రిడ్జి యజమానులను అక్కడనే అడగగా మావేబ్రిడ్జి కరెక్టు.. మా వేబ్రిడ్జి కరెక్టు.. అనే విధంగా అంటున్నారు. రైతులు వేబ్రిడ్జి తూకం చెక్ చేసే జిల్లా ఆఫీసర్ శ్రీలత మేడంకు ఫోన్ చేయగా.. ఇవాళ ఆదివారం కదా నేను ఫంక్షన్ లో ఉన్నాను.. రేపు వచ్చి చెక్ చేస్తామని అంటున్నారు. అంటే రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండించి తూకం కాడికి వస్తే ఈ రకంగా తూకం వారు మమ్మల్ని మోసం చేయడం జరుగుతుంది. ఇట్టి వేబ్రిడ్జి కాంటాలను పరిశీలించే అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని దీన్ని బట్టి చూస్తే మాకు అర్థమవుతుంది. ఈ ప్రాంతంలో కొన్ని రోజుల నుండి ఈ కాంటాలపై రైతులు పంటను కాంటాలు వేయడం జరుగుతుంది. మొత్తం పట్టీలను లెక్క తీసుకొని ఎవరి కాంత తప్పో తేల్చి రైతులకు జరిగిన నష్టం వేబ్రిడ్జి యజమాన్యం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు ఆత్మకూరు మండల అధ్యక్షులు తోట రాజేందర్ డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై వెళ్తున్న ఎమ్మెల్యే రైతులను చూసి ఆగి వారి గోడును విన్నారు. తక్షణమే వే బ్రిడ్జి సీల్ చేసి రైతులకు న్యాయం చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేకు రైతులు వారి గోడలు వినిపించుకున్నారు. 100 డయల్ చేసి రెండు గంటలైనా పోలీసుల నుండి స్పందన రాకపోవడంతో తాము జాతీయ రహదారిపై ధర్నాకు దిగినట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గో- ఆధారిత వ్యవసాయ సాగు పై రైతులు దృష్టి సారించాలి..

**–రిటైర్డ్ వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త జలపతిరావు.. – జె బి డి వ్యవసాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు..**

**దామెర, మార్చి 23 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో రైతులు ఆధునిక సాంకేతిక రంగంలో వ్యవసాయ పద్ధతులు పాటించడంతోపాటు గో–ఆదారిత వ్యవసాయ సాగు పట్ల రైతులు మొగ్గు చూపాలని రిటైర్డ్ వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త జలపతిరావు అన్నారు. జయశంకర్, భూపాలపల్లి జిల్లా (జె బి డి) వ్యవసాయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గూడపాడ్ ఎన్ ఎస్ ఆర్ గార్డెన్ లో జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ఆధ్వర్యంలో రైతులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ వ్యవసాయ శాస్త్రవేత్త జలపతిరావు పాల్గొనగా, ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు, జోర్దార్ రాములు, జిల్లాల నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు (ఖమ్మం) ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ పి ఆర్ ఓ శరత్ (నెల సాగు యాంకర్) రాజేశ్వరరావు, లింగంపల్లి ప్రసాద్ రావు, బాబురావు, పలువురు సొసైటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వ్యవసాయ సంఘం సొసైటీ నాయకులు, రైతులు, ప్రముఖ వ్యవసాయ శాఖ నిపుణులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ముందుగా వ్యవసాయ సంక్షేమ సంఘం అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ఆధ్వర్యంలో వ్యవసాయ రంగానికి ప్రత్యక్షంగా పరోక్షంగా కృషిచేసిన వారిని ఉగాది పురస్కారాల సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. రైతు అవగాహన సదస్సుకు ఎస్ ఎల్ ఎన్ గార్డెన్ లో జరిగిన రైతు సదస్సుకు సేంద్రియ, గో–ఆధారిత, వర్మీ కంఫర్ట్ ఎరువులతో రైతులు సాగు చేసి పండించిన వరి ధాన్యాన్ని, బియ్యం ను, పలు రకాల పూలతో తయారుచేసిన సుగంధద్రవ్యాలు, ఆయుర్వేదంతో తయారుచేసిన పలు రకాల మెడిసిన్ తో కూడిన ఎగ్జిబిషన్ ప్రదర్శనను నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయ శాస్త్రవేత్త జలపతిరావు మాట్లాడుతూ, రాను రాను వ్యవసాయ పంటలకు రైతులు ఉచ్చలవిడిగా రసాయన ఎరువులను పురుగుమందులను వాడడంతో భూమి సారం



తగ్గడంతో పాటు, ప్రజలకు కూడా కొంతమేర నష్టం జరుగుతుందని అన్నారు. జిల్లాలతో పాటు రాష్ట్రాల్లో గో ఆధారిత వ్యవసాయ సాగు పెరిగి, ముల్కనూరి రైతు సొసైటీ సంఘం ల అభివృద్ధి చెందాలని పలువురు కోరుకున్నారు. జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరుపతిరావు ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం రైతు బీమా పథకాలతో పాటు, నేల సాగు పరిశీలన పంటల సాగు, విత్తనాలు కొంతమేర తగ్గించి ఇవ్వడంతో పాటు ఉచితంగా సభ్యత్వం తీసుకున్న వారికి అందజేయడం అభినందనీయమన్నారు. సొసైటీ అభివృద్ధికి వ్యవసాయ రంగ నిపుణులు వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు ప్రజాప్రతినిధులు తమ వంతు కృషి అందించాలని జిల్లా అధ్యక్షులు సిరికొండ తిరుపతిరావు ఈ సందర్భంగా కోరారు.

## తెలుగు యుగాది కాల సూచికల క్యాలెండర్ను ఆవిష్కరణ

-దేవదాయ ధర్మదాయ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ..



**ఎల్కతుర్తి మార్చి, 23(ప్రజాజ్యోతి):**
దేవాదాయ ధర్మాదాయ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు కొండ సురేఖ చేతుల మీదగా త్రైత సిద్ధాంత భగవద్గీత విశ్వావసు నామ సంవత్సర కాలసూచికల తెలుగు యుగాది క్యాలెండర్ ను మినిస్టర్ హౌస్ కొండ సురేఖ నివాసం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 5 హైదరాబాద్ నందు వారి స్వగృహం లో ఆదివారం రోజున ఆవిష్కరించారు. ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామానికి చెందిన శ్రీ పశుపతినాథ్ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు దూప దీప నైవేద్య సంఘం హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎల్కతూర్తి మండల అధ్యక్షులు త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి హిందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి. యుగాది కాలసూచిక క్యాలెండర్ (త్రైత శకం-47)లను పంపిణీ చేశారు. సిద్ధాంతి మాట్లాడుతూ. ఆత్మజ్ఞానం తెలుగు పండుగల విశిష్టత మరియు తెలుగు నెలల విశిష్టత త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కారం మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరచి స్వామి వారు రచించడం జరిగిందన్నారు మంత్రివర్యులు కొండ సురేఖ ఎంతో ఆసక్తిగా కాలసూచికలో విషయాలను అడిగి తెలుసుకుని తెలుగు భాష కనుమరుగైపోతున్నటువంటి సమయంలో స్వచ్ఛమైన తెలుగు భాషలో ఈ కాలసూచికలో అందించిన స్వామివారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి సభ్యులు పాల్గొన్నారు32

## హసన్ పర్తి లో రోడ్డు ప్రమాదం ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి



**హసన్ పర్తి, మార్చి, 23(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల కేంద్రం లో చెరువు మూల మలుపు వద్ద టిప్పర్ మరియు ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొట్టడం వల్ల సీతంపేట వాస్తవ్యులు దుర్గం పవన్ కళ్యాణ్ మరియు బౌతు మహేష్ ఇద్దరు 22 సంవత్సరాల వయస్సు కలిగి నేతకాని కులానికి చెందిన వీరు హసన్ పర్తి నుండి సీతంపేట కి వెళ్తున్న క్రమంలో హుజురాబాద్ వైపు నుండి వస్తున్న టిప్పర్ ఢీ కొనడం వల్ల ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఘటనా స్థలానికి చేరుకున్న హసన్ పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 33


## ముదిరాజ్ కులస్తులను బిసి ఎ లో చేర్చాలి...



**పర్వతగిరి,మార్చి, 23(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో అభయ హస్తం కింద ఇచ్చినటువంటి ముదిరాజ్ హామీలు ను బిసి-డి నుంచి బిసి- ఎ లోకి మార్చుటకు వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు ని పర్వతగిరి మండల ముదిరాజ్ కులస్తులు మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా శాసనసభలో చట్టసభలో ముదిరాజ్ లుకు అభయాస్త హామీలను ముఖ్యమంత్రి దృష్టికి వివరించి హామీలను అతి త్వరలో నెరవేర్చగలరని ఎమ్మెల్యే కి విన్నవించారు. ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో డైరెక్టర్ అల్లాడి నర్సయ, పర్వతగిరి మండల అధ్యక్షులు రావుల రాజు, మండల యువజన అధ్యక్షుడు పిట్టల రాజుముదిరాజు, మండల యువజన సభ్యులు నూనె మణి కుమార్, ఉడుతబోయిన కృష్ణ,వర్ధన్నపేట నియోజవర్గం ముదిరాజులు సంఘ సభ్యులు, ముదిరాజు రాజకీయ నాయకులు, మహిళలు యువత పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు...

**నర్సంపేటమార్చి, 23 (ప్రజాజ్యోతి):**
సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేది: 04-04-2025 శుక్రవారం రోజున ఉదయం. 10.00 గంటలకు గిరిజన భవన్, హనుమకొండ నందు జాబ్ మేళా చేపట్టనున్నట్లు పీ.ఓ తెలిపారు. విద్యార్హత 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ. పి.జి. ఐటిఐ, డిప్లొమా, బి. ఫార్మసి, ఎం. పార్మసి, డి. ఫార్మసి, ఏఎన్ఎం, జిఎన్ఎం. యంబిఏ. యంసిఏ, బి టెక్ చదివి ఉన్నవాళ్లు అర్హులుగా తెలిపారు. కావున ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయో డేటా,విద్యార్హత జిరాక్స్ ప్రతులతో తేది: 04-04-2025 శుక్రవారం రోజున ఉదయం. 10.00గంటలకు గిరిజన భవన్, హనుమకొండ నందు జరుగు జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నందు హాజరు కావలసినదిగా చిత్రా మిశ్రా ఐ.ఎ.యస్., ప్రాజెక్టు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 10



## రాజీవ్ యువ వికాస పథకంలో మార్పులు చేయండి



-బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్

**గణపురం మార్చి, 23(ప్రజాజ్యోతి):**
తెలంగాణ ప్రభుత్వము యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకమును స్వాగతిస్తున్నామని కానీ పథకం యొక్క అర్హత విషయాలు కొన్ని ఇబ్బందికరంగా ఉన్నాయని వాటిని మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం ఉందని బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ అన్నారు. ఇబ్బంది లేకుండా మార్పులు చేర్పులు చేసి రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఈ పథకానికి తెల్ల రేషన్ కార్డును పరిగణలోకి తీసుకున్నారని అనేకమందికి తెల్ల రేషన్ కార్డులు లేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా తెల్ల రేషన్ కార్డులు ఇంతవరకు అర్హులకు జారీ చేయలేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పథకాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా 18 నుండి 35 సంవత్సరాలులోపు ఉన్న వారే దరఖాస్తు చేసుకోవాలని అనే నిబంధన పెట్టడం కూడా సరైనది కాదన్నారు .కనీస వయసు 45 సంవత్సరాల వరకు ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ పథకాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వారే అర్హులు అంటూ ఉందన్నారు. ఓసి కులాల్లో కూడా నిరుపేద నిరుద్యోగులు ఉన్నారని వీరిని కూడా అర్హులుగా చేర్చాలని సూచించారు. రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కూడా అమల్లో ఉందన్నారు. మరి వారిని ఎందుకు అనర్హులుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఈ అంశాలను గుర్తించి రేషన్ కార్డులు లేని వారిని,45 సం వయస్సు వం-కు,ఓసి వారికి కూడా అవకాశం ఇచ్చే విధంగా మార్పులు చేయాలని మంద మహేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 26

## ఢిల్లీ పార్లమెంటును ముట్టడిస్తాం

-ఉద్యోగాలు ఇవ్వండి...యువకుల చేతులకు సంకెళ్లు కాదు

- ప్రజలు బీజేపీ కి బుద్ధి చెప్తారు..

-ఎమ్మెల్యే, ఇన్చార్జి ల సూచనల మేరకు ఢిల్లీకి బయలు దేరిన రాజేష్...



**కొడకండ్ల రూరల్ ,మార్చి, 23 (ప్రజాజ్యోతి):**
ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నమ్మించి ఇప్పుడు యువకుల చేతులకు సంకెళ్లు వేస్తుందన్న ఆగ్రహంతో యువకుల తరుపున పోరాటం చేసేందుకు ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదు అనే నినాదంతో పార్లమెంట్ ను ముట్టడించాలనీ జాతీయ యువజన కాంగ్రెస్ ఉదయ్ భాను చిబ్ రాష్ట్రాల యువజన కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ల సూచనల మేరకు ,తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి పిలుపు మేరకు పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ఆదివారం డిల్లీ కి బయలు దేరారు. ఆయన తో పాటు వివిధ మండలాలకు చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెళ్ళారు. రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కేవలం దేవుళ్ళ పేరు చెప్పి కులాల మధ్య మతాల మధ్య గొడవలు పెట్టి గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు అడిగితే విద్యార్థుల చేతులకు సంకెళ్లు వేసి లక్షలాది విద్యార్థుల జీవితంతో చెలగాటమాడుతుందని విమర్శించారు. ఈ కేంద్ర ప్రభుత్వం నియంత పాలనకు రాబోయే కాలంలో దేశ ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెబుతారని అన్నారు. 20

## దేవన్నపేట లో దేవాదుల ప్రాజెక్టు పంపు హౌస్ ను సందర్శించిన మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు



**హసన్ పర్తి, మార్చి, 23(ప్రజాజ్యోతి):**
దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-3 లో భాగంగా నిర్మించిన దేవన్నపేట పంపు హౌస్ నుండి మోటార్లు ప్రారంభించి నీటిని విడుదల చెయ్యాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వంతో కలిసి దేవాదుల ప్రాజెక్టు ఫేజ్ -3 ను సందర్శించి, ప్రారంభించాలని డిమాండ్ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు , మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి తో పాటు హసన్పర్తి బి ర్ స్ పార్టీ అధ్యక్షులు బండి రజినీ కుమార్, 66వ డివిజన్ బిఆర్ స్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ లు అధికారులతో సకాలంలో నీటిని విడుదల చెయ్యకపోవడం వల్ల ఎండుతున్న పంటల గురించి, రైతాంగానికి జరుగుతున్న నష్టాన్ని వివరించి,త్వరితగతిన నీటిని విడుదల చెయ్యాలని కోరడం జరిగింది. 36

## ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో పెద్దపట్నం



**ఐనవోలు మార్చి, 23(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు 2025 సం. రము జాతర చివరి ఆదివారం బలిజ మేడలమ్మ,గొల్లకేతమ్మ సామెత మల్లికార్జున స్వామి కళ్యాణం, ఒగ్గు పుజరులచే పెద్ద పట్నం 50 .50 విస్తీర్ణంతో సుమారు ఆరవై మంది ఒగ్గు పూజారులతో 6గం.లు శ్రమించి పెద్దపట్నం వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, టీ.జి క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు దంపతులు ,ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు, పాతర్లపాటి శ్రీనివాస్ అయినవోలు మధుకర్ శర్మ, వేద పండితులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి,అర్చకులు నందనం భాను ప్రసాద్ శర్మ,నందనం మధు శర్మ,పాతర్లపాటి నరేష్ శర్మ, నందనం మధు శర్మ, ఉప్పుల శ్రీనివాస్, దేవేందర్ ఒగ్గు పూజారులు మజ్జిగ మహేందర్ మజ్జిగ రాజయ్య, మజ్జిగ అశోక్ తదితర ఒగ్గువారు,మాజీ చైర్మన్ మునిగాల సంపత్ కుమార్ దంపతులు మరియు అర్చక సిబ్బంది పాల్గొన్నారు...

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేటమార్చి, 23(ప్రజాజ్యోతి):** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ దావత్ – ఏ – ఇఫ్తార్ విందు కార్యక్రమం ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం, వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ గల కళ్యాణలక్ష్మి గార్డెన్స్ నందు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన దావత్ – ఏ – ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, టెస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, తో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పాల్గొ న్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరు లకు ఫలహారాలు తినిపించారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పా టుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిం దని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించి ందని తెలిపారు. ముస్లిం సోదర సోదరీమణులకు ఎమ్మెల్యే నాగరాజు రంజాన్ శు భాకాంక్షలు తెలిపా రు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, అడిషనల్ కలెక్టర్ సంధ్య రాణి, ఎమ్మార్వో విజయ్ సాగర్ , మున్సిపల్ కమిషనర్, అధికారులు, ప్రజా ప్రతిని ధులు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, యూత్ నాయకులు పాల్గొన్నారు....

# ఆరోగ్యం ప్రజలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- వైద్య పరీక్షలు చేయించుకోవాలి**

**-మాజీ సైనిక వైద్యాధికారి కల్యాన్ డాక్టర్ బిక్షపతి**



**పాలకుర్తి మార్చి, 23 (ప్రజాజ్యోతి):** ల్ల ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని మాజీ సైనిక వైద్యాధికారి కాల్యాన్ డాక్టర్ మాచర్ల బిక్షపతి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ఓం సార్ ఆసుపత్రిలో వైద్యాధికారిణి డాక్టర్ కె అపర్ణ ఆధ్వర్యంలో 250 మందికి 12 వేల విలువచేసే ఫైబ్రో స్కాన్, బిఎండి, థైరాడ్ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం కల్నన్ డాక్టర్ బిక్షపతి మాట్లాడుతూ 250 మందిలో 100 మందికి కాలేయం సంబంధించి ఫైబ్రో స్కాన్, వంద మందికి బిఎండి, 50 మందికి థైరాడ్ వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. కాలేయం సంబంధించిన వైద్య పరీక్షల్లో పదిమంది మాత్రమే ఎలాంటి కొవ్వు శాతం లేకుండా ఉన్నారని, మిగతా 90 మంది లివర్ లో కొవ్వు శాతం ఎక్కువగా ఉందని తెలిపారు. బిఎండి వైద్య పరీక్షల్లో 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని 70 మందికి కాల్షియం లోపం తక్కువగా ఉందని తెలిపారు. కొవ్వు శాతాన్ని తగ్గించేందుకు ఊబకాయం (బరువును) తగ్గించాలని, షుగర్ పరీక్షలు చేయించు కోవాలని తెలిపారు. ప్రజలు మాంసాహారం, మద్యానికి దూరంగా ఉండాలని, సమతుల్య ఆహారం ఆకుకూరలు పాలు పండ్లు చేపలు తీసుకోవా లన్నారు. కాల్షియం లోపం ఉన్న వ్యాధిగ్రస్తులు ఉదయం సూర్య రష్మీ సమయంలో గంటసేపు (వాకింగ్) నడవాలని తెలిపారు. కాల్షియం లోపం ఉన్నవారు మాంసాహారం, మద్యాన్ని తీసుకోరాదని ఆకుకూరలు పాలు పెరుగు నెయ్యి లాంటి ఆహార పదార్థాలను తీసుకోవాలని, గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఓం సార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిరంతరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తు న్నామని, గ్రామీణ ప్రాంత ప్రజలు కార్పొరేట్ స్థాయిలో నిర్వహించే ఉచిత వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాలను కొవ్వు శాతం రహిత పదార్థాల నుండి కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారిణి కె అపర్ణ, ట్రాన్స్కో ఏఈ ఆవిరినేని రణధీర్ రావులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, ఎస్సై మేకల లింగారెడ్డి, ఎంఈఓ పోతుగంటి నర్సయ్య,మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, కమ్మగాని నాగన్న,తరుణ్, సాయి, సూర్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ కు శు భాకాంక్షలు తెలిపిన రాజభద్రయ్య



**హసన్ పర్తి, మార్చి, 23(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని వారి నివాసంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ప్రీతంను రాజభద్రయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య బర్త్ డే కేక్ కట్ చేసి, ప్రీతంకు పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవేందర్, బొడ్డు ప్రసాద్, కొండల్ రెడ్డి, అల్లం విజయ్, బొక్క శివ కుమార్, రాజ్ కుమార్, పత్తి కుమార్, అర్షం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు పద్మశాలి సహకార పరపతి

# సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




**ములుగు జిల్లా బ్యూరో మార్చి, 23(ప్రజాజ్యోతి):** ములుగు పరపతి సంఘం 26వ వార్షిక సర్వసభ సమావేశం లక్నవరంలో అధ్యక్షుడు సామల మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సామల మోహన్ రావు మాట్లాడుతూ..గత 26 సంవత్సరాలుగా ములుగు సహకార పరపతి సంఘం సభ్యుల సహకారంతో దిగ్విజయంగా నడుస్తుందని అన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. దీనికి ఎన్నికల అధికారులుగా మార్త రమేష్ బాబు, ఎన్. చంద్రమౌళి సబ్బాని రవీందర్ పరపతి సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా సామల మోహన్ రావు కార్యదర్శిగా ఎన్. చంద్రమౌళి, కోశాధికారిగా ఆడెపు రాజు ఉపాధ్యక్షుడిగా పెండం బిక్షపతి,కోడూరు రవి, సహాయ కార్యదర్శిగా చుంచు రమేష్,సబ్బాని రవీందర్,సహకోశాధికారిగా కొండ యుగంధర్,డైరెక్టర్ గా ఇర్సవడ్ల రాజమౌళి,అంకం సాంబయ్య,ఇంజపురి వెంకట్,మామిడాల కోటయ్య,బంక మార్కండేయ,గౌరవ సలహాదారులుగా కొండి సదానందం,చేరాల రాజ లింగం,గుర్రపు శ్రీధర్,ఇంజ పురి నరసింహారావు ఆడిటర్లుగా మార్త రమేష్ బాబు,ఆముదాల భాస్కర్, గౌరవ అధ్యక్షుడిగా కందగట్ల సారయ్య,ములుగు పద్మశాలి సహకార పరపతి సంఘం సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులచే మార్త రమేష్ బాబు ప్రమాణ స్వీకారం చేపించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సామల మోహన్ రావు మాట్లాడుతూ..సభ్యుల సహకారంతో ములుగు పరపతి సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు పద్మశాలి పరపతి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జమిలీ ఎన్నికలే అభివృద్ధికి సోపానం



**కొడకండ్ల / జనగామ, మార్చి, 23(ప్రజాజ్యోతి):** జమిలీ ఎన్నికలే భారత అభివృద్ధికి సోపానమని బిజెపి జిల్లా అధ్యక్షుడు చౌడ రమేష్ అన్నారు. ఆదివారం మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన చౌడ రమేష్ మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే జెమిలి ఎన్నికల నిర్వహణతోనే సాధ్యమని, కాంగ్రెస్ పాలనలో దేశం అస్తిత్వం పాలు కావడానికి ప్రధాన కారణం పార్లమెంట్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికలలో అస్థిరత తీసుకు రాకపోవడంతో దేశంలో ప్రతి రెండు నెలలకోసారి ఎన్నికలు జరగడం వల్ల దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మండలంలోని లక్ష్మక్కపల్లి, రామన్నగూడెం, మొండ్రాయి, రామవరం గ్రామాల లో చెన్నూరు రిజర్వాయర్ పూర్తి చేయకపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి వరి పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర నష్టపోవడం జరుగుతుందని తక్షణమే నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల నగదు తక్షణ సాయం కింద అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి, జమిలి ఎన్నికల జిల్లా కన్వీనర్ లక్ష్మీనరసయ్య, రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సుంకరనేని కోటేశ్వర్, మోడపల్లి సోమన్న, రాయలపు కన్నయ్య,, ముంజాల శ్రీనివాస్, శ్రీనివాస్, ధారావత్ శ్రీనివాస్ నాయక్ , వనిత నాయక్, దామర ఆంజనేయులు, బోయిని మహేష్, శాఖపురం సంపదయ, ఉప్పుల మహేష్, అర్జున్, సిహెచ్ రమేష్ , లక్ష్మణ్, రమేష్, బోయిన కమలాకర్, బెల్లంకొండ ఉపేందర్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి మృతి

**-మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పి.ఎ సి ఎస్ చైర్మన్ రాజేష్ ఖన్నా**



వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బచ్చల స్వామి (38)స,, ఆర్థిక ఇబ్బందులతో జీవితం పై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా ఎంజీఎం లో చికిత్స పొందుతూ మృతి చెందాడు . మృతిడికి భార్య ,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ ఛైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా మృతదేహాన్ని సందర్శించి 4000 వేళా ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి ఓదార్చారు....

## ఘనంగా "తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం" జన్మదిన వేడుకలు..



**సంగెం,మార్చి, 23(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం జన్మదిన వేడుకలు ఎస్సి సెల్ మండల అధ్యక్షులు గుండేటి రాజుకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆగపాటి రాజు ఏపీఆర్,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీకర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అప్పాల కవిత,గ్రామ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్,సంగెం గ్రామ ప్రధాన కార్యదర్శి పోలబోయిన శ్రీనివాస్,పులి సాంబయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు నల్లతీగల రవి,మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు మునుకుంట్ల మోహన్,మైనార్టీ నాయకులు ఎండి షకిల్,కాంగ్రెస్ నాయకులు గుండేటి శ్రీనివాస్,నమిండ్ల ఏలీయా,కోదాటి సమ్మయ్య,పేర్ల రాజు,నల్లా రాజు,రావుల కిరణ్,పులి రాజశేఖర్,రైతు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నవ వధూవరులకు ఆశీర్వాదం



**కొడకండ్ల,మార్చి, 23(ప్రజాజ్యోతి):**
మండలంలోని గిర్ని తండా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ధరావత్ కిషన్ కుమార్తె వివాహం ఆదివారం జరగగా ఈ వివాహనీకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గిర్ని తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధీర్ నాయక్, మైదం చెరువు తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు సిద్దు నాయక్ , హేమని నాయక్, రవి నాయక్, సోమన్న నాయక్ తో పాటు కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ : సురేష్‌నాయక్



**కొడకండ్ల రూరల్ , మార్చి, 23(ప్రజాజ్యోతి):**
మండలంలోని రేగుల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మరబోయిన శివకుమార్ అధ్యక్షతన ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన సిసి రోడ్డును ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డిల ఆదేనుసారం ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్‌నాయక్ కొబ్బరి కాయలు కొట్టి సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ప్రతి గ్రామ మారుమూల వార్డులలో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతీపథం లో నడిపించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మురారిశెట్టి అంజయ్య, కొడకండ్ల టౌన్ అధ్యక్షుడు కోల ముసురం రవీందర్, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకంను సద్వినియోగం చేసుకోవాలి

**-మండల వ్యవసాయ అధికారి వాసుదేవారెడ్డి**



**రేగొండ మార్చి, 23(ప్రజాజ్యోతి):**
వ్యవసాయ యంత్రికరణ పథకం సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకనైజేషన్ క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలకు ఈ ఆర్థిక సంవత్సరం 2024- 25 గాను మహిళ ఎస్సీ,ఎస్టీ మరియు జనరల్ రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి పెద్ది వాసుదేవ రెడ్డి తెలిపారు. మాట్లాడుతూ మండలానికి బ్యాటరీ, స్పేయర్స్ -4 తైవాన్ స్పేయర్స్ -4 రోట వేటర్స్ -2 కల్టివేటర్స్ - 2 మరియు పవర్ టిల్లర్ -1 కేటాయించడం జరిగిందని ఇట్టి పథకానికి ఆసక్తి కలిగిన మహిళ రైతులు దరఖాస్తు తో పాటు కొత్తగా జారీ చేసిన పట్టాదార్ పాస్ బుక్ , ఆధార్ కార్డు, కులధృవీకరణ పథకం ట్రాక్టర్ కు సంబ ంధించిన రైతులు పరికరాల కై రిజిస్ట్రేషన్ పేపర్స్ తో ఫోటో జత చేసి వ్యవ సాయ శాఖ కార్యాలయంలో ఈనెల 26 తేదీలోగా సమర్పించాలని పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# వేముల శంకర్‌కు డాక్టరేట్ అవార్డు.



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,మార్చి23**
జిల్లా కేంద్రంలోని మిరాకిల్ వాలంటరీ ఆర్గనైజషన్ ద్వారా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న ఐటీ మాస్టర్ డైరెక్టర్ వేముల శంకర్‌కు డాక్టరేట్ ఆవార్డు వరించింది. ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటి, ఇంటర్నేషనల్ అక్రిడిటేషన్ ఆర్గనైజేషన్(యూఎస్‌ఏ) గౌరవ డాక్టరేట్‌ను అందించింది. జిల్లా కేంద్రంలో గత 11 సంవత్సరాలు ప్రతి సంవత్సరం 350%-%400 యూనిట్ల రక్తాన్ని ఎంజీఎం ఆసుపత్రికి అందిస్తూ, వేలాది ప్రాణాలను రక్షిస్తున్నారు. అవయవదానం అవశ్యకతపై విద్యా సంస్థలలో అవగహణ కార్యక్రమాలు, ప్రచార యాత్రలు నిర్వహించారు. హరిత హారం కార్యక్రమాల్లో పాల్గొని 5వేల మొక్కలను నాటించి 8,900వేల మంది ఉచిత కంప్యూటర్ శిక్షణ, 4వేల మందికి వివిధ రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పించారు. ఏప్రిల్ 17వ తేదిన హైదరాబాద్‌లో ఈ ప్రతిష్టాత్మక డాక్టరేట్ అవార్డును అందించనున్నారు. సేవా కార్యక్రమా ల్లో పాల్గొని అందరు కృషి చేసిందుకు ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు.

# యువకులు ఉద్యమాల్లో ముందుండాలి

**సోతుకు.ప్రవీణ్ కుమార్ సిపిఐ పట్టణ కార్యదర్శి**

**భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నగరంలో కాగడాల ప్రదర్శన**




**భూపాలపల్లి టౌన్,మార్చి, 23(ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సిపిఐ,ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని సందర్భంగా భూపాలపల్లి పట్టణంలో కాగడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుక. ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్,ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ లో మాట్లాడుతూ యువకులు ఉద్యమాల్లో ముందుండాలని భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. దేశ స్వాతంత్రం కోసం తన చిన్న వయసులోనే ఉరికొయ్యాలని ముద్దాడి వీరమరణం పొందిన భగత్ సింగ్ వర్ధంతి జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరారు. వేలాదిమంది విద్యార్థులను యువకులను దేశ స్వాతంత్రం కోసం చైతన్యపరిచి పేలని బాంబు బ్రిటిష్ పార్లమెంట్ వేసి ఇంకిలాబ్ జిందాబాద్ అంటూ నినాదలు చేసి పోలీసులకు లొంగిపోయి ఉరిశిక్ష గావించబడతాడని అన్నారు. ఉరికొయ్యాలని ముద్దాడుతూ తన స్నేహితులతో భగత్‌సింగ్,రాజ్‌గురు, సుఖదేవులు ముగ్గురు వీరమరణం పొందారు అని అన్నారు. దేశంలో కొన్ని ప్రతిపక్ష పార్టీలు భగత్ సింగ్ వారసులమంటూ ఫోటోలు పెట్టుకొని తిరుగుతూ అధికారంలోకి వచ్చాక భగత్ సింగ్ ను మర్చిపోయారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద భగత్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కాగడాల ప్రదర్శన కార్యక్రమంలో నాయకులు కృతారాజ్ సతీష్,శ్రీనివాస్, డోర్నలా తిరుపతి,అజయ్, రాజేశ్వర, సింహాద్రి, గోలి లావణ్య వనిత చందన, వెంకటేష్, చారి రవి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు40

## ఎరుకల నాంచారమ్మ తొమ్మిదవ జాతర ఘనంగా జరుపుకోవాలి




**-తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు**

**ములుగు జిల్లా బ్యూరో మార్చి, 23(ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల పొలాల మధ్య ఉన్న ఎరుకల నాంచారమ్మ జాతరను ఘనంగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు అన్నారు. ఆదివారం వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్ గ్రామంలో శిథిల వ్యవస్థలో ఉన్న శివ లింగాలను పరిశీలించారు. ఎరుకల నాంచారమ్మ దేవాలయంలో పూజ నిర్వహించారు. లోకిని రాజు మాట్లాడుతూ.. 800 ఏండ్ల క్రితం నాంచారమ్మ పంచ కూటాలయాన్ని రామానుజాపూర్ గ్రామ పరిధిలోని పొలాల మధ్య గుడిని నిర్మించారని,ఆ గుడికి రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు,రైతులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకుంటున్నామ అన్నారు. ఇప్పుడు ఆ గుడి అక్కడ నుండి తీసేసి శిల్పాలను ఎక్కడెక్కడ పడేశారని,వెంటనే ఆశిల్పాలను తీసుకువచ్చి వెంటనే గుడిని నిర్మించి గుడి చుట్టూ కాంపౌండ్ వాల్,శాశ్వత రోడ్డు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మా కుల ఆరాధ్య దైవమైన నాంచారమ్మ దేవాలయాన్ని ఆ ప్రాంతంలో ఎరుకల కులస్తులతో అంగరంగ వైభవంగా 8 ఏండ్ల నుండి జాతర నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి రాజు,కేతిరి రాజశేఖర్, ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి,ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాష్, అంగిడి ప్రశాంత్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు మనుపాటి రమేష్,పాలకుర్తి శ్రీనివాస్, ములుగు జిల్లా కోశాధికారి పాలకుర్తి సురేష్,కరీంనగర్ జిల్లా నుండి కూతాటి శ్రీనివాస్,మనుపాటి మల్లేష్, మంచిర్యాల జిల్లా దుగ్యాల బాబు,లోకిని రవి,చిట్యాల దుగ్యాల రమేష్,ప్రభాకర్ పాలకుర్తి పోషయ్య,రేగొండ మల్లయ్య తదితరులు ఉన్నారు. 25

## వైభవంగా పోచమ్మ బోనాలు



**వాజేడు, మార్చి, 23 (ప్రజాజ్యోతి):**
ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని పోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవం సందర్భంగా ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, బోనాలను సమర్పించి కొబ్బరికాయలు కొట్టి కోళ్ళని మ్రొక్కి భక్తులు మొక్కుబడులను చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ పోచమ్మ బోనాల ఉత్సవాన్ని ఉగాది ముందువచ్చే ఆదివారం రోజున జరుపుకుంటామని భక్తులు తెలిపారు. పోచమ్మ గుడి పరిసరాలన్నీ అమ్మవారి నామస్మరణలతో మార్మోగాయి. 14

# ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

- త్రాగునీరు, సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం.
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.
- మిషన్ భగీరథ, మిషన్ కాకతీయల ద్వారా ఇంటింటికి
- త్రాగునీరు,సాగునీరు,అందించిన ఘనత బి.ఆర్.ఎస్ ది



**రాయపర్తి మార్చి 23 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆదివారం బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు కార్దురి రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి చలివేంద్రం ను ప్రారంభించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వం ఆరు గ్యారెంటీలు అమలులో ఫెయిల్ అయిందన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయకు , మండల పార్టీ కార్యదర్శి పూస మధు, మాజీ జెడ్పిటిసి రఘు కుమార్ గౌడ్ ,నాయకులు సంతోష్ గౌడ్ మాజీ ఎంపిటిసి రామ్ చందర్ , చందు రాము, యూసఫ్, రంగారెడ్డి, కార్దురి రత్నాకర్ రెడ్డి,స్థానిక నాయకులు, పాల్గొన్నారు. 2

# ముదిరాజులను బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చాలి



**స్టేషన్ ఘనపూర్,మార్చి, 23(ప్రజాజ్యోతి):** – అభయహస్తంలో పేర్కొన్న జీవో నెంబర్ 15, తేదీ 19 ఫిబ్రవరి 2009 ప్రకారం ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏ లోకి మార్చడం జరగాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రాష్ట్ర బీసీ కమిషన్ ద్వారా పరిష్కరించడానికి ఆదేశాలు జారీ చేసినందున పై హామీని అమలు చేయడానికి ప్రభుత్వం సహకరించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య ముదిరాజ్ కోరారు. ముదిరాజుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతి పత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత ప్రాచీన అధిక జనాభా గల కులమైన ముదిరాజులం సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నామని అన్నారు. ప్రభుత్వం చేసిన సమగ్ర కులగనలలో ముదిరాజులే ఎక్కువ ఉన్నారని తేలడం జరిగిందన్నారు. అలాంటి ముదిరాజులు సమాజం లోని సామాజిక, ఆర్థిక,రాజకీయ, రంగాలలో ఇంత తక్కువ స్థాయిలో ప్రాతినిధ్యం ఉన్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. 2023 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల మేనిఫెస్టోలో లో మీరు ఇచ్చిన హామీల ప్రకారం ముదిరాజుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేస్తూ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలి పారు ఈ సొసైటీ కి సంవత్సరానికి 1000 కోట్ల నిధులు ప్రభుత్వం కేటాయించాలని విజ్ఞప్తిచేశారు. మత్స్య కారు ల హక్కులకు సంబంధించి మత్స్యకార సామాజిక వర్గాల మధ్య పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్క రించేందుకు తెలంగాణ మత్స్య అభివృద్ధి బోర్డు ఏర్పా టు చేయాలని, మత్స్య సంపద అభివృద్ధి అమలుకై 1000 కోట్ల నిధులు మంజూరు చేసి 75 శాతం సబ్సిడీ తో సంక్షేమ పథకాలు చేపట్టాలని కోరారు. తెలంగాణ మత్స్య అభివృద్ధ కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్ కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్, పాలక మండలి నియమించాలని కోరారు. మత్స్య పారిశ్రామి క సహకార సంఘాల ఎన్నికల కమిటీలు సంపూర్ణంగా పూర్తి చేయాలని, హైదరాబాద్ కోకపేటలో చేపట్టిన నిర్మాణానికి ప్రభుత్వం తరఫున నిధులు మంజూరు చేయించాలని, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం 100% మత్స్యకారులకు చేరే విధంగా పంపిణీ చేపట్టా లని, దానికి సమానమైన నగదును సొసైటీలకు అంద జేయాలని రాజకీయ రంగంలో ముదిరాజు ప్రాతినిధ్యం పెంచడానికి మంత్రివర్గం లో స్థానం కల్పించాలని, తెలం గాణ శాసనమండ లిలో మూడు స్థానాలు, రాజ్యసభ లో ఒక స్థానం, 10% కార్పోరేషన్లలో ముదిరాజులను చైర్మన్లుగా నియమించాలని కోరారు. పై సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చాలని కోరారు. జనగామ జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ నీల రాజు, జిల్లా కార్యదర్శి కట్ల సదాన ందం, స్టేషన్ ఘన్పూర్ మత్స్య సొసైటీ చైర్మన్ నీల సోమన్న,మండల గౌరవఅధ్యక్షుడు ముదిరాజ్ మహాసభ నాయకులు గొడుగు శ్రీనివాస్, లింగన బోయిన శ్రీనివాస్,పెసరు సారయ్య, నారబోయి న గోపాల్, నీల రాజు, నీల పర్శరాములు, నీల సాంబ రాజు, పొన్నం నాగరాజు, రఘు, రాజు, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి, 23(ప్రజాజ్యోతి):** రాయపర్తి మండలం కొలనపల్లి గ్రామంలో బి.జె.పి నాయకులు వాసం ప్రశాంత్ తండ్రి మరణించిన వార్త తెలుసుకొని వారింటికి వెళ్లి పరామర్శించిన ఆర్థిక సాయం చేసిన బి.జె.పి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి(కె.ఎస్.అర్) ఈ కార్యక్రమంలోబి.జె.పి రాయపర్తి మండలం అధ్యక్షుడు నూనె అనిల్. జనరల్ సెక్రటరీ నవీన్. బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్. బీజేవైఎం రాయపర్తి మండలం అధ్యక్షుడు మంచల సుమన్. బీజేవైఎం మండలం సెక్రటరీ జక్కుల సందీప్ తదిరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా స్నేహితులు



**దేవరుప్పుల మార్చి, 23(ప్రజాజ్యోతి):** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామానికి చెందిన వారాల కొమురయ్య మృతి చెందారు. కొమురయ్య కొడుకు పరమేష్ తో చిన్నప్పుడు చదువుకున్న తోటి స్నేహితులు ఆదివారం కొమరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 100 కేజీల బియ్యాన్ని, నిత్యవసర వస్తువులను అందజేసే మానవత్వం చాటుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం కల్పించారు. పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. 15

# సైబర్ నేరాలపై ప్రజలకు పోలీస్ కళాబృందం చే అవగాహన



**పాలకుర్తి మార్చి, 23(ప్రజాజ్యోతి):** సైబర్ నేరాలపై ప్రజలకు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మండలం లోని రాఘవాపురం గ్రామంలో ఆదివారం 7 గంటల నుండి 9 గంటల వరకు జాగృతి పోలీస్ కళాబృందం అవగాహన కల్పించారు. పోలీస్ కళాబృందం వారు చదువు,రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, హ్యూమన్ ట్రాఫికింగ్, భరోసా, సిసి కెమేరాలు, గుట్క,గంజాయి డ్రగ్స్ వల్ల యువకులు వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని,ముసలి తల్లి తండ్రులను మంచిగ చూసుకోవాలని,తదితర అంశాలపై పాటల ద్వార, సైబర్ నేరాలు,1930 సైబర్ టోల్ నంబర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లింగారెడ్డి,పోలీస్ కానిస్టేబుల్ సంపత్,రాజ్ కుమార్, సూర్య ప్రకాష్,రవి,మారయ్య,కళాబృందం ఇంచార్జి ఏ ఎస్ ఐ నాగమణి సభ్యులు,ఎహ్ సి విలియమ్,వెంకటేశ్వర్లు రత్నయ్య, పూల్ సింగ్, హొంగార్డ్స్ శ్రీనివాస్, విక్రమ్ రాజు, చిరంజీవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి

- నేటి విద్యార్థి యువత ఫ్రీడమ్ ఫైటర్స్ ని స్ఫూర్తిగా తీసుకోవాలి
- మడికొండ రఘుపతి ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు




**పరకాలమార్చి, 23(ప్రజాజ్యోతి):** భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించి నివ్వాళ్ళు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా సంక్షేమ వేదిక అధ్యక్షులు మడికొండ రఘుపతి మాట్లాడుతూ దేశం కోసం విద్యార్థి దశలోనే పోరాటం చేసిన గొప్ప వ్యక్తి భగత్ సింగ్ అన్నారు సామాజిక సేవలు చేసిన మహాత్మా జ్యోతీ రావు పులే సావిత్రి బాయి పూలే అంబెడ్కర్ చాకలి అయిలమ్మ లాంటి వారు చరిత్ర లో చిరస్థాయిగా నిలిచే పోయారని అన్నాను గొప్ప మహానుభావుల స్ఫూర్తి తో నేటి విద్యార్థి యువత ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజా సంక్షేమ వేదిక నాయకులు పుచ్చ సమ్మయ్య శనిగరపు శ్రీనివాస్ మేరుగు చంద్ర మౌళి చరణ్ అభిలాష్ శ్రీకాంత్ రాజవీరు అశోక్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులతో సమావేశాన్ని నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల మార్చి, 23(ప్రజాజ్యోతి):** ఆదివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల మజీద్ కమిటీ సభ్యులు మరియు ముస్లిం సోదరులతో రంజాన్ పండుగ సందర్భంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు.ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే ఇఫ్తార్ విందు పై సమీక్షించారు.రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే కఠోర ఉపవాసం,దైవ ప్రార్థనలు ఆధ్మాత్మికతను, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని కోరారు

## మృతుల కుటుంబాలకు మనోధైర్యం చెప్పిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**పర్వతగిరి, మార్చి, 23(ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన మాదుగుల యాకాంతం, దొనికన ఐలమ్మ ఇటీవలే మరణించిన విషయం తెలుసుకొని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వాళ్ళ ఇంటికి వెళ్లి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి వాళ్ళ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, చిదురు తిరుపతి, , అల్లూరి యూత్ సభ్యులు, సోషల్ మీడియా నాయకులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిక



**గణపురం మార్చి, 23(ప్రజాజ్యోతి):** గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి బిఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ సెల్ అధ్యక్షుడు ఓరుగంటి కుమారస్వామి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో వొడ్డుల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా రమేష్ జిల్లా కన్వీనర్ యాకయ్య





**పాలకుర్తి మార్చి, 23(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సకల జనులను సమీకరించి ఉద్యమం నిర్వహించిన మెలుగూరి యాకయ్య, నలమాస రమేష్ లను రాష్ట్ర, ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ చైర్మన్ నందగిరి రజినీకాంత్, చీమ శ్రీనివాస్ లు గుర్తించి ఆదివారం ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నలమాస రమేష్ ను, జనగామ జిల్లా చైర్మన్ గా మెలుగూరి యాకయ్య ను ఆదివారం నియమించి నియామక పత్రం అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గ అధ్యక్షులు సంగి వెంకన్న, మండల అధ్యక్షులు అనుముల అంజు రావు, ఉపాధ్యక్షులు మామిండ్ల సోమయ్య (ఎం ఎస్) నాయకులు ఎడవెల్లి దండయ్య మండలాల, గ్రామాల తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్..



**దామెర, మార్చి, 23(ప్రజాజ్యోతి):** గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులను దామెర పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఉదయం 09.00 గంటల సమయంలో దామెర ఎస్సై కొంక అశోక్ తన సిబ్బందితో దామెర పరిధిలోని పెట్రోలింగ్ చేయుచు ఓగ్లాపూర్ గ్రామ బస్టాప్ దగ్గరికి రాగా ఇద్దరు వ్యక్తులు 1) బిషాల్ బీరో, ఒడిస్సా 2) ఒడిస్సా కు చెందిన 15 సంవత్సరాల మైనర్ బాలుడు ఇద్దరు నిషేధిత ఎండు గంజాయి ప్యాకెట్లతో ఉండగా.. వారిని పట్టుకుని వారి నుండి 19.510 కిలోలు (19 కిలోల 510 గ్రాములు) రెండు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయగా పరకాల రూరల్ సీ.ఐ. పి రంజిత్ రావు దర్యాప్తు ప్రారంభించి వారిని రిమాండ్ కు పంపించినారు.

## కార్పొరేట్ అనుకూల వినాశనకర విధానాలకు ఐక్య పోరాటాలే ప్రత్యామ్నాయం

**-మత యుద్ధోన్మాదాలకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం**

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట/మార్చి, 23(ప్రజాజ్యోతి):** స్వేచ్ఛ స్వాతంత్రం ప్రజాస్వామ్య పరిరక్షణకై వినాశనకర దోపిడి మతోన్మాద యుద్ధోన్మాద విధానాల పాలనను వ్యతిరేకిస్తూ సమ సమాజ స్థాపనకు ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయడమే ఏకైక ప్రత్యామ్నాయమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు నర్సంపేట పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీలో కామ్రేడ్ బైరబోయిన నరసయ్య అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం పెచ్చరిల్లిపోతూ పాలస్తీనా ఇజ్రాయిల్ లాటిన్ అమెరికా లాంటి తదితర దేశాలలో యుద్ధాలను రెచ్చగొడుతున్నదని వేలాది మంది ప్రాణాలను బలి తీసుకుంటుందని ట్రంపు చర్యలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు వెనుకబడిన దేశాల అభివృద్ధికి పెను ప్రమాదంగా మారిందని అలాంటి అమెరికా ట్రంపు చర్యలకు మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటు అన్నారు. ఒకే దేశం ఒకే అంటూ అంటూ జమిలి ఎన్నికల విధానానికి తెరలేపి నియోజకవర్గాల పునర్విభజన పేరుతో దక్షిణాది రాష్ట్రాలను నియంతృత్వంగా తమ స్వాధీనంలోకి తెచ్చుకునేందుకు మోడీ ప్రభుత్వం తాపత్రయపడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం దారిద్ర్యం ఆకలి చావులు విపరీతంగా పెరిగి విద్యా వైద్యం కనీస వసతులు తగ్గిపోతున్నాయని ఇందుకు మోడీ ప్రభుత్వ వినాశనకర విధానాలే కారణమని ప్రజల్లో వ్యతిరేకత రాకుండా మతం భాష ప్రాంతం లను ముందు పెట్టి రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆశాజనకమైన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలందరిని సమీకరించి ఉద్యమించడమే ఏకైక ప్రత్యామ్నాయమని పిలుపునిచ్చారు. ఎంసిపిఐ (యు) ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి ఈరోజు విప్లవ వీర కిశోరాలు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లా 94వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చిరుప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన భగత్ సింగ్ రాజ్ గురు దేవ్ జీవితాలు నేటి యువతకు ఎంతో ఆదర్శమని వారి అడుగుజాడల్లో ప్రమాదంలో ఉన్న దేశ సమైక్యత సమగ్రతను లౌకికత్వాన్ని కాపాడడానికి నడుం బిగించాలని పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల పట్టణ నాయకులు ఎండి ఆరిఫ్ చొప్పరి పద్మ పోలేపాక రాజు జన్ను విజయ కొర్ర బుచ్చయ్య రాజేందర్ అజయ్ సరోజన పాల్గొన్నారు.

## ఘనంగా వంగాల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు



**శాయంపేట మార్చి, 23(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను మండల బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద నారాయణ రెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యకర్తలు అందరూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు పండ్లు మరియు ఎగ్జామ్ ప్యాడ్స్ అందించారు. మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల ప్రజలు నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పాలకుర్తి శ్రీసోమేశ్వర స్వామి, అష్టలక్ష్మి కి వెండి గంగాళం చెంబు బహుకరించిన భక్తుడు



**పాలకుర్తి మార్చి, 23(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని పుణ్యక్షేత్రం స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి,అష్టలక్ష్మి ఆలయానికి హనుమకొండ వాస్తవ్యులు భక్తుడు నాంపల్లి లత మరదలాచారి, కుటుంబ సభ్యులు ప్రణీత్, నిహారిక ప్రభాత్,రిషిత దంపతులు రూ 4,22,704 విలువగల 2 కేజీల 981 గ్రాముల మిశ్రమ వెండితో తయారుచేసిన వెండి గంగాళం చెంబు ను స్వామికి అభిషేకం నిర్వహించి స్వామివారికి అందజేసినట్లు ఆదివారం ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. భక్తులకు పూజారులు దేవగిరి రమేష్ శర్మ పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం భక్తులకు ఉంటుందని తెలిపారు. వారితో ఆలయ సూపరడెంట్ కొత్తపల్లి వెంకటయ్య, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

## దేవరుప్పులలో రోడ్డు ప్రమాదం ఇద్దరికి తీవ్ర గాయాలు



**దేవరుప్పుల మార్చి, 23(ప్రజాజ్యోతి):** ఎదురెదురుగా వస్తున్న ఓ ట్రాక్టర్, ద్విచక్ర వాహన ఢీకొన్న ఘటనలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయిన ఘటన దేవరుప్పుల మండలం మదాపురం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. చౌదూరు గ్రామానికి చెందిన వారు ద్విచక్ర వాహనంపై దేవుని గుట్ట తండా నుండి చౌదూరుకు వెళ్తున్న క్రమంలో మాదాపురం పోచమ్మ గుడి వద్ద ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. గాయాలైన వారిని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.



**రాయపర్తి, మార్చి, 23(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం దుబ్బతండా గ్రామంలో దేదావత్ తార్యా ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించినరాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ వెంకన్న, రంగారెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అలకుంట్ల వెంకన్నను ఆసుపత్రిలో పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి



**రాయపర్తి, మార్చి, 23(ప్రజాజ్యోతి):** రాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అలకుంట్ల వెంకన్న కు ఆరెపల్లి ఎం.ఏ.ఎస్.ఆర్.హాస్పిటల్ లో హార్ట్ ప్రాబ్లమ్ తో స్టంట్ వేయగా, ఆదివారం హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట కొండూరు గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.